సాక్షి

# డలాస్‌లో ఘనంగా యోగా దినోత్సవం

Sakshi | Updated: June 27, 2017 01:17 (IST)



డలాస్‌: టెక్సాస్‌లో గల మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఎమ్ జీఎమ్ ఎన్ టీ) వద్ద మూడో అంతరాష్ట్రీయ యోగా డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్ జీఎమ్ ఎన్ టీ, కన్సూలెట్ జనరల్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. 300 మంది ఔత్సాహికులు యోగా డే వేడుకలో ప్లాల్గొని ఆసనాలు వేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమంలో రావు కల్వల మాటాడ్లుతూ.. భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా డే ప్రపోజల్ ను పెట్టిన్ట విషయాన్ని గుర్తు చేసుకున్నారు. టెక్సాస్ సేట్ట్ రిప్రజెంటేటివ్ మ్యాట్ రినాల్డి మాటాడ్లుతూ.. అమెరికాలో అతి పెద్ద గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడానికి డా.తోటకూర ప్రసాద్ చేసిన కృషిని కొనియాడారు.

ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. దాదాపు 5000 సంవత్సరాల కిత్రం రిషికేష్ లో యోగా ప్రారంభమైందని తెలిపారు. మూడో అంతరాష్ట్రీయ యోగా వేడుకలు గాంధీజి విగ్రహం ముందు జరుపుకోవడం శుభసూచకమని అన్నారు. గాంధీ ప్రతి రోజు మెడిటేషన్ , యోగా సాధన చేసే వారని చెప్పారు.


Welcome



